పింఛన్ల బాధ్యత నాదే..


ప్రచారంలో భాగంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డికి తిలకం దిద్దుతున్న మహిళలు


నర్మెట: కొలిమి వద్ద ఇనుము కాల్చుతున్న తాటికొండ రాజయ్య

● బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): జనగామ నియోజకవర్గంలో పింఛన్లు రాని వారికి ఇప్పించే బాధ్యత తనదేనని బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లద్నూరు, మర్మాముల, ధర్మారం, సలాఖపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 46 లక్షల పింఛన్లు ఇస్తున్నామని.. అధికారంలోకి వస్తే మరింత పెంచుతామన్నారు. మరో 5 రోజులు కష్టపడి పనిచేస్తే.. ఐదేళ్లు మీ కోసం పనిచేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు పెట్టుబడి సాయం కింద 11 సార్లు రైతుబంధు ఇచ్చిన ఘనుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. రైతుబంధు ఇవ్వకుండా కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేశారని విమర్శించారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఊసరవెల్లి లాగా పార్టీలు మారే ప్రతాప్‌రెడ్డికి తనను విమర్శించే అర్హత లేదన్నారు. అభివృద్ధిలో తనతో పోటీ పడాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం, మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వంగ భాస్కర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు సుదర్శన్, స్రవంతి పర్శరాములుగౌడ్, రవీందర్‌రెడ్డి, దీపిక వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సమ్మయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు సుమన్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

కొమురవెల్లి(సిద్దిపేట): మండలంలోని మర్రిముచ్చాలలో కాంగ్రెస్, సీపీఎం నుంచి పలువురు పల్లా రాజేశ్వర్‌రెడ్డి కుమారుడు అనురాగ్ సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. రసులాబాద్ సర్పంచ్ స్వామి ఆధ్వర్యంలో అయినాపూర్‌కు చెందిన ముస్లింలు పల్లా విజయం కోరుతూ ప్రార్థనలు చేశారు.

అభివృద్ధి చేసే నాయకుడిని ఆదరించాలి

బచ్చన్నపేట: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని ఆదరించి గెలిపించాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రచారాన్ని నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తెలంగాణ జాగృతి సాంస్కృతిక సారథి మండల మాజీ అధ్యక్షురాలు పిన్నింటి కావ్యశ్రీ పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మన ప్రాంత వాసి జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్, నరేందర్, వెంకట్‌రెడ్డి, సిద్దిరాంరెడ్డి, బాల్‌రాజు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా.. బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట గ్రామానికి చెందిన తీన్మార్ మల్లన్న టీం జనగామ జిల్లా అధ్యక్షుడు తుప్పతి శ్రీనివాస్ శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకుడు గూడ సిద్దారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరాడు. చేరిన వారిలో గండి ప్రవీణ్, శ్రీశైలం, సంపత్, స్వామి, భాస్కర్, అర్జున్, రాజు, మహేష్, వెంకటేష్ ఉన్నారు. రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి, నాయకులు కంసాని మహేందర్‌రెడ్డి, తుప్పతి భాస్కర్, మల్లేష్, అయిలయ్య, కిష్టయ్య, కనుకయ్య పాల్గొన్నారు.


జనగామ: పల్లా సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న 4వ వార్డు కౌన్సిలర్ సుమలతశ్రీశైలం

4వ వార్డు కౌన్సిలర్ బీఆర్‌ఎస్‌లో చేరిక

జనగామ: జనగామ పట్టణాన్ని రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని జనగామ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. యశ్వంతాపూర్ బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన 4వ వార్డు కౌన్సిలర్ మంత్రి సుమలత శ్రీశైలం వందలాది మంది అనుచరులతో కలిసి బీఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు జూకంటి మధుసూదన్ ఆధ్వర్యంలో గులాబీ కండువా కప్పుకోగా, పల్లా స్వాగతించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ జూకంటి లక్ష్మీశ్రీశైలం, కొమురవెల్లి మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, వీరస్వామి, అరుణ్ ఉన్నారు.

పట్టణంలో భారీ ర్యాలీ

జనగామ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోరుతూ పట్టణంలోని పాతగోదాంల నుంచి నెహ్రూపార్కు వరకు యువకులు, పార్టీ శ్రేణులు ర్యాలీ చేపట్టారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు రాజ్‌కుమార్, కౌన్సిలర్లు శ్రీజరాంమ్మోహన్, యాదగిరి, కో ఆప్షన్ సభ్యులు మసిఉర్ రెహామాన్, నవీన్ గుప్తా, సలీం, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లా, పొన్నాల సతీమణుల ప్రచారం

పట్టణంలోని 13వ వార్డులో కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ రాజు, పానుగంటి ప్రవీణ్ ఆధ్వర్యంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య సతీమణులు నీలిమ, అరుణ బీఆర్‌ఎస్ కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేపట్టారు. చెంచరపు పల్లవి, గంగ భవాని, సొడ శాంతి, గంగ, పుష్ప, యాదమ్మ ఉన్నారు. 3వ వార్డులో కౌన్సిలర్ సుధసుగుణాకర్ రాజుతో కలిసి జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి ప్రచారం చేశారు. డాక్టర్ రాజమౌళి, రాజయ్య, ఖాదర్, విష్ణుమూర్తి, బుచ్చయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

పల్లాను గెలిపించాలి

నర్మెట: పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని రైతు బంధు సమితి రాష్ట్ర చైర్మన్ తాటికొండ రాజయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పల్లా గెలుపు కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాలన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని మూడో సారి కేసీఆర్ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. పల్లా గెలుపుతో జనగామ సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌ల లాగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

వడ్లకొండలో బైక్ ర్యాలీ

జనగామ రూరల్: బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోరుతూ శుక్రవారం ఎంపీపీ మేకల కళింగ రాజు ఆధ్వర్యంలో మండలంలోని వడ్లకొండ గ్రామంలో బైక్ ర్యాలీ తీశారు. ఈసందర్భంగా కళింగరాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కనిపిస్తున్న అభివృద్ధి దేశంలో ఎక్కడ లేదని.. దేశానికి రోల్ మాడల్‌గా తెలంగాణ ఉందని అన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

క్లుప్తంగా

వర్గల్ నవోదయ వైస్ ప్రిన్సిపాల్‌గా రమేష్

వర్గల్(గజ్వేల్): వర్గల్ నవోదయ వైస్ ప్రిన్సిపాల్‌గా రమేష్ అంచురి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గడచిన నాలుగు సంవత్సరాల నుంచి ఇక్కడి నవోదయలో ఆయన ఇంగ్లీష్ పీజీటీ (పోస్టుగాడ్యుయేట్ టీచర్)గా సేవలందిస్తున్నారు. వైస్ ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందారు. ఈసందర్భంగా ఆయనకు ప్రిన్సిపాల్ రాజేందర్, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలి


బొట్టుపెట్టి ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ జయమ్మ, నాయకులు

ములుగు(గజ్వేల్): అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన సీఎం కేసీఆర్‌ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని బస్వాపూర్‌లో జెడ్పీటీసీ జయమ్మ అర్జున్‌గౌడ్ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సీఎం కేసీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని కొనియాడారు. ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లమ్మ లింగం, ఉపసర్పంచ్ బాబుగౌడ్, నాయకులు శ్రీనివాస్, కృష్ణ, రాజయ్య, సాయిబాబా, రాజశేఖర్, భిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో తాపీ మేస్త్రీ దుర్మరణం

వర్గల్(గజ్వేల్): విద్యుదాఘాతంతో తాపీ మేస్త్రీ మృతిచెందిన సంఘటన మండలంలోని అనంతగిరిపల్లిలో జరిగింది. గౌరారం ఎస్సై విజయభాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. అనంతగిరిపల్లికి చెందిన చాప సురేష్ (27) తాపీ మేస్త్రీ. అతడికి భార్య మౌనిక, ఏడాదిన్నర కుమారుడు ఉన్నారు. గృహ ప్రవేశానికి వీలుగా మిగులు పనులు పూర్తి చేసేందుకు గురువారం సాయంత్రం అతడు నవీన్ ఇంటికి వెళ్లాడు. అక్కడ సిమెంట్ పనిలో నిమగ్నమైన సురేష్ తీగలను గమనించకపోవడంతో విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. చికిత్స కోసం తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సిద్దిపేట సబ్ డివిజనల్ ఇంజనీర్ రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పటేల్‌పుర, అంబేద్కర్‌నగర్, సంజీవయ్య నగర్, సాజీద్‌పుర, శంకర్‌నగర్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, బోయగల్లి, వీవీ నగర్, పారుపల్లి, నర్సాపూర్, కరీంనగర్ రోడ్డు, హనుమాన్‌నగర్, దోబిగల్లి, లాల్‌కమాన్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 10.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని చెప్పారు.

ఓటు హక్కు వినియోగించుకోండి

సిద్దిపేటఅర్బన్: ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సిద్దిపేట త్రీటౌన్ సీఐ భానుప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం సిద్దిపేట త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెల్కటూరు, ఎల్లుపల్లి, మిట్టపల్లి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో త్రీటౌన్‌ఎస్సై, కేంద్ర బలగాలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల సందర్శన

బెజ్జంకి(సిద్దిపేట)/చిన్నకోడూరు: మండలంలోని గుగ్గిల్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుస్నాబాద్ ఆర్డీఓ జయదేవ్ ఆర్య గురువారం పరిశీలించారు. రైతులకు అసౌకర్యం కలుగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. అలాగే చిన్నకోడూరు మండలంలోని పెద్దకోడూరు, చిన్నకోడూరు గ్రామాల్లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఏపీఎం మహిపాల్ సందర్శించారు.

ఎన్నికలంటే ప్రజల భవిష్యత్

బెజ్జంకి(సిద్దిపేట): ఎన్నికలంటే ఓట్ల పండుగ కాదని, ఐదేళ్ల ప్రజల భవిష్యత్ అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపెల్లి వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం బెజ్జంకిలో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రోడ్‌షో నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వినోద్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రజలు అవస్థలు పడుతున్నారని విమర్శించారు. హరీశ్ సహకారంతో అభివృద్ధి సాధ్యమైందన్నారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఏఎంసీ చైర్మన్ కచ్చు చంద్రకళ, మహిపాల్‌రెడ్డి, మంజుల పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వినోద్ కుమార్, పక్కన రసమయి బాలకిషన్

అభివృద్ధికి పట్టం కట్టండి

గజ్వేల్‌రూరల్: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ, శాతవాహన యూనివర్సిటీ జేఏసీ ఫౌండర్ చైర్మన్లు మాందాల భాస్కర్, చెన్నమల్ల చైతన్య పిలుపునిచ్చారు. శుక్రవారం గజ్వేల్‌లో వారు విలేకరులతో మాట్లాడారు.

తానా సమావేశానికి గురుశిష్యులు


దుర్గయ్య


కొంపెల్లి విశిష్ట

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అమెరికాలోని తానా సంస్థ ఈ నెల 26న నిర్వహిస్తున్న అంతర్జాతీయ బాల సాహిత్య జూమ్ సమ్మేళనంలో పాల్గొనడానికి సిద్దిపేట జిల్లా జక్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయులు భైతి దుర్గయ్య, తొమ్మిదో తరగతి విద్యార్థిని కొంపల్లి విశిష్టలకు తానా ప్రతినిధి తోటకూర ప్రసాద్ నుంచి ఆహ్వానం అందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షౌకత్ అలీ శుక్రవారం తెలిపారు. ఈ జూమ్ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన బాల రచయితలు, వారికి కథా రచన నేర్పిన ఆరుగురు గురువులు పాల్గొననున్నట్లు తెలిపారు.

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

కొండపాక(గజ్వేల్): కాంగ్రెస్, బీజేపీల మోసపూరిత మాటలు నమ్మవద్దని ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని మేదినీపూర్, హనుమాన్ నగర్, గుంటూరువాడ, మాత్‌పల్లిలో బీఆర్‌ఎస్‌కు మద్దతుగా శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం పథకాలు ప్రవేశపెడుతున్న సీఎం కేసీఆర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు దశరథం, మహిపాల్, నాయకులు రమేశ్‌రెడ్డి, సాగర్, నాగరాజు, లింగం, రాజు, రాజలింగం, ముసూద్, నర్సారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే కొండపాక మండలంలోని దుద్దెడ, తుర్కకాశనగర్, కొండపాక, డబుల్ బెడ్రూం కాలనీల్లో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు చిట్టి మాధురీరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ఆశీర్వదించాలి..

సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. కుకునూరుపల్లి మండలంలోని ముద్దాపూర్, కుకునూరుపల్లి, బొబ్బాయిపల్లిలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, నాయకులు పాల్కంపల్లి నరేందర్, మల్లం ఐలయ్య, అజీమొద్దీన్, భూములుగౌడ్, నర్సింలుగౌడ్, రాజు, సంపత్, రవీందర్, శంకర్, రాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే కోనాయిపల్లిలో సర్పంచ్ మిట్టపల్లి వసంత ఆధ్వర్యంలో బీజేపీ నుంచి పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు.


కుకునూరుపల్లిలో ప్రచారం చేస్తున్న లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు

మరోసారి ఆశీర్వదించండి..

● హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్

కోహెడరూరల్(హుస్నాబాద్): హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశానని.. ప్రజలు మరోసారి ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని హుస్నాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సతీశ్‌కుమార్ కోరారు. శుక్రవారం మండలంలోని తంగళ్లపల్లి, కూరెల్ల, ధర్మసాగర్‌పల్లి, వెంకటేశ్వరపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. పదేళ్ల క్రితం రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ పథకాలు లేవని, కేసీఆర్ సీఎం అయిన తర్వాతే కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే రూ. 400కే సిలిండర్ ఇస్తామని.. ఆసరా, రైతుబంధును పెంచుతామని హామీ ఇచ్చారు. మేనిఫెస్టోలోని అన్ని అంశాలు అమలు చేసి తీరుతామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి, వైస్ చైర్మన్ తడకల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, పీఏసీఎస్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పాము నాగేశ్వరి శ్రీకాంత్, గాజుల రమేష్, తోట భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.


ప్రజలకు అభివాదం చేస్తున్న సతీశ్‌కుమార్

సతీశ్‌కుమార్ వెంటే గౌడ సంఘం

చిగురుమామిడి: హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన గౌడ కులస్తులు బీఆర్‌ఎస్‌లోనే ఉన్నారని, కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని గౌడ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.. పొన్నం గౌడ్ కుల సంఘ పరిరక్షణ కోసం ఏనాడు మాట్లాడలేదన్నారు. సతీశ్‌కుమార్ పది సంవత్సరాల కాలంలో రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణాల కోసం వేలాది రూపాయలు ఖర్చుచేశాడన్నారు. సమావేశంలో చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షురాలు కొత్త వినీత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, భీమదేవరపల్లి జెడ్పీటీసీ, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు రవీందర్, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గౌడ సంఘం నాయకులు